
"నీ ఒక డికే గడిసేడవకపోతున్న ఈదగాకోరు పరిస్థితుల్లో నీకు పెళ్ళా మేందుకూ? పి౹ లెందుకూ? వదిలెయ్! సన్యాసం బెటరు. (అ) నాగరికమైన యీ సమాజం౹ నీ కెల్లాగూ తిండి దొరకదు గనక అడవికి వెళ్ళిపో. అక్కడ దుంపలూ, గ౹ దొరుకుతాయ్ తినేసి బతుకు. గుడ్డలేదని బెంగపడకు ఆకు లుంటాయి కట్టే౹ కో."

ఆదివిష్ణు

# సిద్ధార్థ



వేసవి కాలం. తేదీ వగైరాలు వ౹

వేసవికాలం. అంతే! దేశమంతా ఎండ౹ మండిపోతోంది. నిప్పులు చెరిగే ఎం౹ నల్లుల్లా మాడిపోతామేమోనని గాభరా౹ ఇళ్ళల్లోంచి జనం బయటికి రావడమేలే౹ ముసలీ ముతకా రాలిపోతూంటే—పసిపి౹ ఉన్నవాళ్ళు భయపడి ఛస్తున్నారు.

చెన్నయ్య ఈ ఎండకి భయపడ౹ లేదు. ఎండల్ని మించిన కొందరి మ౹ షుల్ని చూసి భయపడుతున్నాడు. వాళ్ళ దగ్గిరున్న డబ్బు, ఎండకంటె తీవ్రంగా వుంటుందంటాడు. డబ్బున్న మనిషి మండిపడే సూర్యుడ్ని మించినవాడంటాడు. సూర్యుడి దెబ్బకంటె, డబ్బుదెబ్బ గొప్పదంటాడు. డబ్బు మనిషి కన్నెర్రజేసి చూస్తే సామాన్యుడు మరుక్షణం కాలి బూడిదై పోతాడంటాడు.

అందువల్ల, చెన్నయ్య వేసవికాలంలో ఎండకంటె డబ్బుమనిషి చూపుకే భయపడతాడు. అలాగే అతను—శీతాకాలంలో గడ్డకట్టించే చలిగ్గానీ, వర్షాకాలంలో నిలువునా ముంచెత్తే వానగ్గానీ భయపడకుండా—కేవలం డబ్బుగల మనిషికే వజవజా వణుకుతాడు, నిలువునా ముంచేస్తాడేమోనని వదురుతాడు.

రోగాలూ, మరణాలూ వీటికంటెకూడా డబ్బున్నమనిషి దారుణమైనవాడని అతని

సిద్ధాంతం. సమాజంలో సు[..]ాంతులకు వాడొక శాపమని అతని అభి[ప్రా]యం.

[ప్ర]తికే జనాభాని అతను [రె]ండు తెగలుగా విభజించేడు. డబ్బున్న[వా]డూ, లేనివాడు. మొదటి జాతిమీద [అ]తనికెంత భయం, కసి, ద్వేషమో—[రె]ండో జాతి పట్ల అతనికంత [ప్రే]మ, జాలి, [క]రుణ....

ఎంచేత?

అల్లా అడగండి. అతను సమాధానమిస్తాడు.

డబ్బులేని జనం చాలామ[ం]ది పూరి పాకల్లో, రోడ్డుపక్క ఆకాశం[కి]ంద నివసిస్తున్నారుట. ఈ జనాభా ఎక[్కు]వశాతం దేశంలో పెరుగుతున్నారుట. మెజారిటీ బలమున్నా సుఖించే యోగ్యం లేదుట. పోలీసులకీ, వాళ్ళు పెట్టే కేసు[ల]కీ వీళ్ళు మాత్రమే బలైపోతుంటారుట. జైళ్ళు చాలా వీళ్ళతోనే కిటకిటలా[డి]పోతున్నాయట. వీళ్ళకి న్యాయస్థానం అన[్న] అందుబాటులోనే వుండదుట. వీళ్ళని దేవుడు సైతం కరుణించడుట. వీళ్ళ తరపున మాటాడే మనిషిక్కూడా మంచి [పే]ర్లు పుట్టవుట. వీళ్ళని అలగా జనమని ఈస[డి]ంపుగా, దరిద్రనారాయణులని మర్యాదగా పిలుస్తారుట. వీళ్ళంతా డబ్బుమనిషి కా[ళ్ళ]కిగుర్రై గిలగిలా తన్నుకుంటారుట—[బ]తికినంత కాలమూ! వీళ్ళందరి శక్తిసా[మ]ర్థ్యాలను గొప్పవాడు దోచుకోవడం మామ[ూ]లుట.

ఇల్లాంటి మనుషులు అటు ఎండ కాటుకీ, ఇటు డబ్బుదెబ్బకీ [త]ట్టుకోలేకపోవడం చూసి చెన్నయ్య మనసు మరింత కలతపడింది-పడుతోంది. అతని మనసు సాధారణంగా ప్రశాంతంగా [వు]ండదు. కనీసం రాత్రిళ్ళు సైతం అతను ప్రశాంతంగా నిదురపోలేడు. రోజులో మూడో భాగం కారులో గడిపి, నాలుగో భాగం నిద్రకు వినియోగించినప్పుడు—[అ]తను నిద్రకు దూరమైపోతాడు. నిద్ర రాక [కా]దు—నిద్రకి లొంగిపోతే వేడివేడి ఆలోచనలు చల్లారిపోతాయని అతని బెంగ.

పడుకున్నదా మనుకున్నప్పు[డు] అతని ఆలోచనలు మొదట లేమితనమ్మీ[ద]కు వెళ్ళగానే, ఆ ఆలోచనలకు వేడెక్కి, అతని హృదయం భగ్గున మండిపోతుంది. తదుపరి, ఉన్నవాడి భోగభాగ్యాలమీదకు అతని ఆలోచనలు పరుగులెత్తి ఆ మంట అధికమవుతుంది. ఆపైన ఆలోచనలు ఆగిపోయి కేవలం 'మంట' మాత్రమే మిగుల్తుంది. ఆ మంట ఆరని మంట. ఇంక నిద్రెక్కడ? మంటతోనే తెల్లవార్లూ అతను గిజగిజ తన్నుకుంటాడు—ఆక్రోశిస్తాడు! భళ్ళున తెల్లవారింతర్వాత—మళ్ళా కారెక్కుతాడు.

చెన్నయ్య వయస్సు పెద్దదికాదు. అతనికి పెళ్ళి కాలేదు. అందుచేత అతనికి భార్యాబిడ్డలు లేరు. చెన్నయ్య యింకా పెళ్ళాడే వయస్సులోనే వున్నాడు. అందువల్ల పెళ్ళాడాలనే కోరిక అప్పుడప్పుడు కలుగుతుంది. కానీ, పెళ్ళాడకూడదని అతని సిద్ధాంతం. పెళ్ళాడి-జనాభాని పెంచి చాలీచాలని జాతీయ సంపదలో వాళ్ళని ఉత్తుత్తి భాగస్వాములుగా జేయడం అతని కిష్టంలేదు.

"ఆ మాటకొస్తే, ఇప్పుడున్న జనాభే తిండికిలేక తన్నుకు ఛస్తుంటే పెళ్ళిళ్లు చేసుకుని పిల్లా మేకనుకని యింకా ఎంత మందిని ఇబ్బంది పెడతావ్? ఎందరి ఉసుళ్ళు పోసుకుంటావ్? కనకొరేయ్-పెళ్ళి చేసుకోకండి. పిల్లల్ని కనకండి. పిల్లలు పుట్టకూడదు. దేశాన్ని ఓవర్‌లోడ్ చేయకూడదు. నువ్వొన్నావ్. [న]ువ్వు చాలు. నీ ఒక్కడికే గడిశేడవక పోతున్న ఈ దగాకోరు పరిస్థితుల్లో నీకు పెళ్ళామెందుకూ? పిల్లలెందుకు? వదిలెయ్. సన్యాసం బెటరు. తీసుకో మర్యాదగా వుంటుంది. తిండానికి ఇక్కడ ఎల్లాగో తిండి దొరకదు కనుక అడవికి వెళ్ళిపో. అక్కడ దుంపలూ, గడ్డీ దొరుకుతాయ్. తినేసి బతుకు. గుడ్డలేదని బెంగపడకు. అడవిలో ఆకులుంటాయ్. కట్టేసుకో. అదీ కాదంటావా, దిశమొలగా తిరిగేయ్. సిగ్గెందుకోయ్! నీ పూర్వీకులు తిరగలేదా? అసలు, నువ్వు పుట్టినప్పుడు నీకు బట్టలున్నాయా? మరెందు కొరేయి సిగ్గు, చరిత్ర ఎక్కడ్నుంచిప్రారంభమయ్యిందో! తిన్నగా అక్కడికే వెళ్ళిపో. గమ్మత్తుగా వుంటుంది. దేశదేశాలనుంచి నాగరికులు నిన్ను చూడటానికి వస్తారు. ఆదికాలపు తొలి మానవుడు యిక్కడ దొరుకుతాడని ప్రచారం చేస్తారు. నీ కీర్తి అంతర్జాతి లెవల్లో వుంటుంది. బిక్కమొహం పెట్టకు. చెప్పేది వినంతే! కడుపునిండా తిని-వంటి నిండా బట్టకట్టుకుని పెళ్ళాడి తాపీగా పిల్లల్ని కనేందుకు దేశకాల పరిస్థితులు నీ చేతుల్లో వున్నాయా? అవికొందరి జాతిగాళ్ళ చేతుల్లోవున్నాయ్.తప్పుకో.ఆ జాతిలో నువ్వు లేకపోవడం నీ ఖర్మ! ఇది కూడా ఒప్పుకో, ఖర్మేగానొరేయ్, అది నీ తప్పు కాదు, దానికి నేనూ వప్పుకుంటాను అంత మాత్రాన-నా ఖర్మ ఇల్లా ఎందుక్కాలింది, దీని కెవరు బాధ్యులని అడిగేందుకు నీకు హక్కులేదు. దేవుడు నీ మొహాన అంతే రాసేడని పెద్దలు చెబుతున్నారు-ఆచార్యులు సిద్ధాంతీకరిస్తున్నారు. వాళ్ళంతటి వాళ్ళు అంత ఖచ్చితంగా చెప్పింతర్వాత అడిగే హక్కుగానీ, తిరగబడే దమ్ముగానీ నీకుండకూడదు. అర్థమవుతుందా! కనకేవిఁటి? ఈ దేశంలో నీలాటి సామాన్యుడికి చోటులేదని చెబుతున్నాను. నువ్వు పెళ్ళాడకూడదు. పెళ్ళాడినా. నీ పెళ్లాన్ని నువ్వు ముట్టుకోకూడదు. ముట్టుకున్నా పిల్లల్ని కనేయకూడదు. కన్నావో-విన్ను షూట్ చేసిపారేసే రోజులుకూడాఅతిదగ్గర్లో వచ్చేస్తున్నాయ్. ఖబడ్దార్! అంతమాత్రాన ఈ దేశం దిక్కుమాలిన దేశమని తిట్టిపొయ్యకు. చక్కటి చరిత్రగల దేశంరా ఇది! పవిత్రమైన దేశం! ప్రస్తుతం—డబున్న (జాతి) మనిషి చెప్పినట్లు నడిచే సౌభాగ్యదేశం. వింటున్నావా? డబ్బున్న మనిషి మాత్రమే బ్రతగ్గలిగిన ఖరీదైన దేశంరా ఇది! నీకూ నాకూ దేశంకానంత మాత్రాన మేప్‌లో ఆమేతా సిరాపోసి పూడ్చేస్తావా కళ్ళుపోతాయొరేయ్! పవర్‌గాళ్ళు విన్నారంటె తన్ని తగలేస్తారు. నువ్వెక్కడుండాలో అక్కడే వుండాలి. వుండంతే! ఇవతల నీస్థాయీ, హోదాలు పెంచేందుకు ఏలికలు తీవ్రంగా ఆలోచనలు చేస్తున్నారు.




ప్రపంచ యాత్రలు చేస్తున్నారు. అశాంతిని తొలగించేందుకు మీటింగ పెట్టుకుంటున్నారు – బల్లలు పగిలిపోర తగా వాదించుకొని అలిసిపోతున్నా నువ్వూ మనిషివేనని వాళ్ళు గుర్తించే క్షేమంగా బతకాలనే వాళ్ళు కోరుకుం న్నారు. ఏ కనీస కోర్కెలు ఫలవం కావాలనే ధృఢ సంకల్పంతో వా ప్రణాళికలు తయారు చేస్తున్నా అయ్యిందా, అయితే వచ్చిన చిక్క ఎక్కడుంటె – ఎక్కడో నాకూ తెలిసే టంలేదు. నీ బతుకు దినదినగండ మెం కవుతుందో, అనుక్షణం నువ్వు చె పోయేలా పరిస్థితు లెందుకు ఏర్ప తున్నాయో... నేనూ చెప్పలేను. క్షమిం తమ్ముడూ, దేవుడ్నయినా వెతికి పట్టు గలంగానీ – ఈ అశాంతిక్కారణాలు పె కడం నీ నాతరం కాదు. అందుకే అం న్నాను... దేశాన్ని బడా బాబులకి వ అడవికి వెళ్ళిపోమ్మని. అక్కడ ముకు మూసుకుని జపం చేయమని. ఇది త ధనులు ధారాళంగా నివసించే పవిత్ర ద మనే బోర్డు కట్టుకునే అవకాశ మివ్వమ

–ఇవీ చెన్నయ్య ఆలోచనలు! ఆవే కూడా అదే స్థాయిలో ఉండటం గమనిం తగ్గ విషయం. అతనంత కారెక్కి తి మనిషైనా ఆ కారు అతని సొంతం క ప్పుడు, అతనుంటున్న మేడలో గదికూడా అతనిది కానప్పుడు అతనూ సామాన్యుడే గదా! కారు డ్రైవరు సామాన్యుడు కాదా?

తన యజమాని రంగనాథరావుగార్ని చూసినప్పుడల్లా చెన్నయ్య పిడికిళ్లు బిగిసి పోవడం మామూలు. పళ్లు పట పట నూరడం మామూలు. మనిషి నిలువుగా కోపంతో వూగిపోవడం మామూలు.

యజమానికున్న మేడా, కార్లూ, నగ రంలో ఆయన వ్యాపారం, ఆ వ్యాపా రంలో అన్యాయం – అక్రమాలు, తద్వారా పెరిగే ధనార్జనా, ఆపైన ఆయన హోదా– ఇవన్నీగూడ చెన్నయ్యకి కోపకారణాలే! ఒక్క కోపం. మనిషిని నమిలి మింగే సేంత కోపం.

రంగనాథరావు కారెక్కి కూచున్న ప్పుడు, ఆయన వ్యాపారం తాలూకు అర్జన యొక్క లెక్కలు తణిఖీ చేస్తున్నప్పుడు, బేంకులో డబ్బు జమవేసినప్పుడూ (తీసు కుంటునప్పుడూ), భార్యవెంటరాగా కారెక్కి తన జాతి ఖరీదైన స్నేహితుల ఇళ్ళకి వెళ్ళి నప్పుడూ, తిరిగి భార్యతో మేడ దగ్గిర కారుదిగి మేడలోకి వెడుతున్నప్పుడూ, ఆ మేడకి తన స్నేహితులు వచ్చినప్పుడూ వాళ్ళందర్తో కూచుని తాగి తింటున్నప్పుడూ క్లబ్బులో రంగనాథరావు ఉపన్యాసం యిచ్చినప్పుడూ (ఇవ్వకుండా వింటున్న ప్పుడూ) పేకాటలో డబ్బు గెలిచినప్పుడూ (పోగొట్టుకున్నప్పుడూగూడా) ఈ వగైరా కార్యక్రమాల్లో చెన్నయ్య కుతకుత ఉడికి పోతాడు.

* *

వేసవికాలం. ఆ కాలంలోనే, ఎండల్తో దేశం మండి పోతూన్న కాలంలోనే చిరంజీవి ఉపేంద్ర అమెరికా నుంచి వచ్చేడు. పూచికపుల్లలా సన్నగా వున్నా, తెల్లగా ఆరోగ్యంగా వుంటాడు ఉపేంద్ర.

ఏరోడ్రోమ్ దగ్గిర ఉపేంద్ర కారెక్కి నప్పుడు, ఉపేంద్రను చూసి చెన్నయ్యకి గుండెల్లో భగ్గున మంట మండలేదు. అది తన చూపు దోషమో లేక ఉపేంద్ర రూపు దోషమో చెన్నయ్య తేల్చుకోలేక పోయాడు.

రంగనాథరావుకి ఏకైక పుత్రుడు ఉపేంద్ర. అమెరికాలో తన మేనత్త యింట్లో వుండి, అక్కడ చదివి ప్రయో జకుడనే సర్టిఫికెట్‌తో మాతృదేశానికి— తల్లితండ్రుల్ని చూసిపోడానికి వచ్చిన ఖరీదైన కుర్రాడు ఉపేంద్ర. జాతికుర్రాడు. నిజానికి ఆ రంగూ, రుచీ, వాసనలుగల మనుషుల్ని చూస్తే చెన్నయ్యకి మంటలో చిందులు తొక్కినట్టుండేది. కానీ తొక్కి నట్టులేదు. అసలు మంటే లేదు. పైగా, వెన్నెల్లో చందమామని చూసినంత చల్లగా, సాయింత్రం పూట కాలువొడ్డున కూచున్నంత హాయిగా వుంది. 'ఏమిటీ మాయ' అనుకున్నాడు చెన్నయ్య—మేడకి కారు తోలుతూ. ఉపేంద్ర మేడలోకి మాయమవుతున్నప్పుడు చెన్నయ్య హృద యంలో తీపి బాధొకటి కలుక్కుమంది. ఉపేంద్ర తన కళ్ళముందు అస్తమానం కనిపించాలనే కోరిక అకస్మాత్తుగా కలి గింది. తనకి తెలీకుండానే ఉపేంద్రను మంచివాడుగా చెన్నయ్య ఊహిస్తున్నాడు. తనకి తెలీకుండానే ఉపేంద్ర స్నేహాన్నీ, ఆత్మీయతను చెన్నయ్య వాంఛిస్తున్నాడు. తనకి తెలీకుండానే ఉపేంద్రకూ తనకూ మధ్యగల వర్గ పోరాటాన్ని చెన్నయ్య

N

మరిచిపోతున్నాడు. 'నేను పడిపోత ్నను. ఎందుకిలా పడిపోతున్నానో తెలీదు సి— ఉపేంద్ర రూపం నన్ను వెధవని ి ్తోంది. ఉపేంద్ర పులిపిల్ల! కానీ, నా కెందు ఆవు దూడలాగా కనుపిస్తున్నాడు. ఆ ి పుతో నన్ను పడగొట్టేస్తున్నాడు. అ ్నాకు అర్థమైపోతోంది! రూపుని చూసి నేను మోసపోగూడదు. మోసపోను' అని రకరకాలుగా చెన్నయ్య మనసులో ెప్పు కున్నాడు.

ఉపేంద్ర ఆ మేడకి వచ్చిన్నా ంచి చెన్నయ్య స్థిమితంగా లేడు. ర ాత్ళ్ళు మామూలుగానే ఆలోచనలు వస్తు ్యి గానీ. మునుపట్లా ఆలోచనల్లో వేడి మాత్రంలేదు. అయితే మాత్రం? ఆ చన ఆలోచనే—నిద్రెల్లా పడుతుంది?

ఉపేంద్ర వచ్చి పక్షం రోజులు ద ినా, అతను మేడదాటి బైటకు రాకపో డం చెన్నయ్యకి ఆశ్చర్యం కలిగించిం ఆ కుమార రత్నాన్ని చూసేందుకు ి రం లోని ప్రముఖులంతా మేడకి వస్తు ్రే గాని, రత్నం గడప దాటలేదు. ద తో చెన్నయ్య కలతపడ్డాడు. తన ఆశ సు ల్నెవరో ఖైదుచేసినట్టు బాధపడ్డాడు తన గుండె నెవరో దొంగిలించి అట ంద జాగ్రత్తచేసినట్టు అల్లాడిపోయేడు.

వీల్లేదు! ఈ విధంగా రోజులు ర్లి పోవడానికి వీల్లేదు. ఉపేంద్ర త ో, తాను ఉపేంద్రతో మనసువిప్పి వ ూ దేసుకోవాలి. 'మీ నాన్నగార్లాటి జాతి ను షుల కుట్రలివి బాబూ!' అని ను ఉపేంద్రతో చెప్పి, ఉపేంద్రను తన పు తిప్పుకుని రంగనాధరావులపైన ి డె త్తాలి.

ఈ దండయాత్రలో ఉపేంద్ర ప ్య మైన పాత్ర వహించాలి! ఒక గ ్ప వాడితో, ఇంకో గొప్పవాడికి బు ు నేర్పాలి. తాను అసాధ్య మనుకుంట ్ ఈ ప్రక్షాళనా కార్యక్రమం ఉపేం ే సాధ్యంచేయాలి. పేదవాడి కష్టాలు ి ఉపేంద్ర తొలిగించాలి. త్వరపడ . ముందు ఉపేంద్రను కలుసుకోవాలి.

ఒకరోజు—

చెన్నయ్య సాహసంచేసి మేడమీదికి వెళ్ళేడు. ఉపేంద్ర వున్న గదిదాపుకి రాగానే-అతనికి గదిలోంచి మాటలు విని పించేయి. మాటాడుతున్నది రంగనాధ రావు, వింటున్నది ఉపేంద్ర.

"ఊరు మంచిది కాదు. ఊరేకాదు ఉపేంద్రా! దేశవూ! అంతే! డబ్బు సంపా దించడం నేరం యిక్కడ. నీ కున్నవి రెండు కళ్ళే! నీ చుట్టూతా లక్షలూ కోట్లు కళ్ళు నిన్ను కసిగా చూస్తుంటాయి. ఆ కళ్ళకి డబ్బాశ ఎక్కువ. ఆ కళ్ళల్లో కసిని చదవడానికి నీ రెండు కళ్ళూ చాలవు. ఉపేంద్రా! చాలామంది దగ్గిర డబ్బులేదు, నీ దగ్గిర వుంది. అదే నాయనా! నువ్వు చేసిన పాపం! డబ్బుండటం పాపంరా! మహాపాపం! అందుచేత, మనకి విరోధు లెక్కువ. అందుకే నిన్ను ఇల్లొదిలి బయ టకు వెళ్ళద్దన్నాను. నీ ప్రాణానికి వీధుల్లో సేఫ్టీ తక్కువ. నా సంగతి వేరు. ఆల వాటైపోయాను. కొన్నాళ్ళుండు. నాకా బెంగ తీరుతుంది. ఆ తర్వాత వచ్చిన చోటికే వెళ్ళిపో...."

ఆ మాటలు విన్న చెన్నయ్య వెంటనే మేడదిగి వచ్చేసేడు. ఆ రోజునుంచి చెన్నయ్యకి పట్టుదల ఎక్కువైపోయింది. ఈ తంతేమిటో చూసేయాలనుకున్నాడు. పసివాడిని పాతాలు నేర్పి పాడుచేస్తున్న ఆ తండ్రిమీద కసి ఎక్కువైంది. ఈ పసివాడు తండ్రి మాయ మాటలు నమ్మి, ఆయన అడుగుజాడల్లో నడిచి మరో ధన దాహపు పిశాచమై పోతాడేమోనన్న భయం కలిగింది. మళ్ళా రాత్రిళ్ళు వేడి ఆలోచనలు ఎక్కువయ్యేయి.

ఒకనాడు—

రంగనాధరావు వ్యాపార రీత్యా బొంబాయి వెళ్ళిన నాలుగురోజుల తర్వాత కుమారరాజా ఉద్యానవనంలో తిరుగు తున్నాడు. దూరంగా చెన్నయ్య ఉపేంద్రను తనివితీరా చూస్తూ నిలబడివున్నాడు. చెన్నయ్య కళ్ళకి ఇప్పుడు ఉపేంద్ర ఆవు దూడలాగా లేడు. లేడిపిల్లలాగా వున్నాడు. తళతళా మెరిసిపోతున్నాడు ఉపేంద్ర. అమాయకంగా-వచ్చీరాని నడకల్తో తప్ప టడుగులు వేస్తున్న పసిపిల్లవాడిలా వున్నాడు.

ఉపేంద్ర నడుస్తూ నడుస్తూ తిన్నగా చెన్నయ్య దగ్గిరికొచ్చి ఆగేడు...చెన్నయ్య వేపు కళ్ళింతవి చేసుకుని అన్నాడు—

"నువ్వు?"

"డ్రైవర్ని! చెన్నయ్య నా పేరు."

"అవును. గుర్తుకొచ్చేవు, చెన్నా!.... నాకో సాయం చేసిపెట్టగలవా?"

ఆ పిలుపుకి పరవశించేడు చెన్నయ్య. గుండె గొంతులో వచ్చి చేరినట్టయింది. అందువల్ల, చెన్నయ్య ఒకజాతి మనిషికి, జీవితంలో మొదటిసారిగా ప్రేమతో బదు లిచ్చిన సన్నివేశం అదే—

"చెప్పండి బాబూ!"

"నాన్నగారు నన్ను బయటకి వెళ్ళ ద్దన్నారు చెన్నా! నాకేమో ఊరంతా చూడా లని ముచ్చటగా వుంది. నన్ను ఊళ్ళోకి తీసుకెళ్ళవూ?"


చెన్నయ్య మురిసిపోయేడు. చిరంజీవి దార్లో పడుతున్నందుకు అతను ఆనం దించేడు. ప్రతి గొప్పింటి బిడ్డా యిదే విధంగా తల్లితండ్రుల్ని ధిక్కరించాలి. వాళ్ళ బూర్జువా భావాల్ని సమూలంగా నాశనం చేసేటందుకు నడుం కట్టాలి. విప్లవం ఇంట్లోనే ప్రారంభం కావాలి. యువతరం (గొప్పింటి) కళ్ళువిప్పి పామ న్యుడ్ని చూడాలి. అతని సహాయ సహ కారాల్తోనే మరో ప్రపంచ నిర్మాణానికి పూనుకోవాలి.

"నాన్నగారి గురించి భయపడకు చెన్నా! వారింతలో రారు. వారు వస్తే నన్ను ఎక్కడికీ వెళ్ళనివ్వరు చెన్నా! ఈ ఇంటో నన్ను ఖైదు చేస్తారు. నాకు ఊరంతా తిరిగిరావాలని వుంది చెన్నా! తీసుకెళ్ళవూ?"

చెన్నయ్య ముగ్ధుడై అన్నాడు—

"అల్లాగే బాబూ! ఇప్పుడే వెడదాం రండి!"

చెన్నయ్య కారు సిద్ధం చేసేడు. ఉపేంద్ర కారెక్కేడు. కారు కదిలింది.




నగరం నడిబొడ్డుమీద కారు నడ స్తోంది. విశాలమైన రోడ్డది. గొప్పా పేద కలిసి తిరిగే చోటది. కారు నెమ్మదిగా వెడ తోంది. వెనకసీట్లో ఒదిగికూర్చున్న ఉపేంద్ర ముందుకి వొరిగి చెన్నయ్యతో అన్నాడు—

"చెన్నా! చూడటు! అది సినిమ థియేటరు గదూ?"

"అవును బాబూ!"

"అక్కడంతమంది జనం నిలబ వున్నారు గదా .... ఆ సినిమా అం గొప్పగా వుంటుందా?"

"అవును బాబూ. పేదల బ్రతుకుల గొప్ప పిక్చరు. ఏభై రోజులు పూ య్యాయి. జనం మాత్రం తగ్గలేదు. ఇ పేదల సినిమా. పేదలగురించి రాసి సినిమా. సినిమా నిండా పేదల గొడవే వాళ్ళ కష్టాలూ కన్నీళ్ళూను. బా పోతోంది. ఎంచేతంటారో తెలుసా?— పేదలగురించి ఏ కథ రాసినా, ఏ సినిమ తీసినా బాగానే వుంటుంది. దేశంలో పే లెక్కువ. వాళ్ళకి మంచి మార్కెట్టుంద ఈ సినిమా తీసిన పెద్దమనిషి—మీ నాన గారిలా—లక్షాధికారి. ఇల్లాంటి సినిమాల మూడు తీసి బోల్డు డబ్బు గడించేడు. విచిత్రమేమిటంటె బాబూ — ఆ బాబు పేదలంటె గిట్టదు. కానీ, వ్యాపార మాత్రం పేదలమీదే చేస్తున్నాడు. దేశంలో అన్నిరకాలుగా నాశనమయ్యేది ఈ పేద జాతే! 'ఇదిగో మీకు మంచిరోజులు వచ్చే స్తున్నాయి కాచుకోండని' ఉపన్యాసాలూ, కథలూ, సినిమాలద్వారా వాళ్ళని బుజ్జగించి వాళ్ళని మాయ చేస్తున్నారండీ ఈ గొప్ప జాతి. ఈ పేదనాయాలు వాళ్ళ మాయ మాటల్ని నమ్మేసి ఇంకా నాశనమై పోతు న్నాడు. తిరగబడే ఓపికను ఈ మాయ మాటల్తో చల్లార పెట్టేసుకుంటున్నాడు."

అతని మాటలకు అడ్డుపడి ఉపేంద్ర అన్నాడు—

"చెన్నా! చెప్పకు. నా మనసు బాగు లేదు. నా దేశంలో ఈ దారుణం నేను సహించలేను చెన్నా! కారు పోనియ్."

ఉపేంద్రలో చలనం కలుగుతున్నం దుకు చెన్నయ్య ఆనందించేడు. తన శ్రమ వృధా కానందుకు సంతోషించేడు. కారు వేగం పెంచేడు. హాస్పిటలు మీదినుంచి పోతోంది కారు. అక్కడ మళ్ళా కారు వేగం తగ్గించేడు. హాస్పిటల్ దగ్గిర జనం చీమలబారుల్లా నిలబడివున్నారు. వాళ్ళ చేతుల్లో సీసాలున్నాయి. పసిపాపలూ, వయోవృద్ధులూ, బక్కచిక్కినవాళ్ళూ, రోగాలూ రొష్టుల్తో వంగిపోయినవాళ్ళూ, కళ్ళల్లో ఊపిరి పెట్టుకున్నవాళ్ళూ - వగైరా గుంపుల్ని ఉపేంద్ర చూసేడు. చెన్నయ్య అంటున్నాడు—

"గుండె దిటవు చేసుకోండి బాబూ! ఇది మాలాటివాళ్ళకి మామూలే. ఇక్కడ చేరిన జనాభాకి మూడు రెట్లుంటారు ఇక్క డికి రానివాళ్ళు; రాలేనివాళ్ళు! వాళ్ళ సంగతి దేవుడికి వదిలేయండి. ఇక్కడికి వచ్చిన వాళ్ళ సంగతి మనవి చేస్తాను. ఇది గవర్న మెంట్ హాస్పిటలండి. ఇక్కడ రంగు నీళ్ళు పుష్కలంగా దొరుకుతాయి. డాక్ట ర్లందరికీ ఇళ్ళదగ్గిర ప్రైవేటు ప్రాక్టీసు లుంటాయి. డబ్బులిస్తే ఇళ్ళదగ్గిర ప్రత్యేక మైన శ్రద్ధతో చూస్తారు. డబ్బులివ్వలేక పోతే—ఈ క్యూలో నించుని రంగునీళ్ళు పుచ్చుకోవల్సిందే. దీనికే వార్డ్ బోయ్ ల్నుంచీ డాక్టర్లవరకూ విసుక్కుంటారు. చీదరించుకుంటారు. తిడతారు. అన్నీ పడా ల్సిందే. ఈ రంగునీళ్ళకోసం ఏ మూల నుంచో యిక్కడికి నడిచివస్తారు. ఆ రంగు నీళ్లు పుచ్చుకుని మళ్ళా ఆ మూలకి నడిచి వెడతారు. బాబూ, వీళ్లల్లో సగంమంది ఈ రాకపోకల నడకల్లోనే—నడివీధుల్లో ప్రాణాలు విడిచేస్తారు. ఇదిలా జరగడాని క్కారణమేమిటి బాబూ-డబ్బు! డబ్బండీ! డబ్బు! మనిషిగా పుడితే లాభం లేదండి. క్షేమంగా బతకాలంటే డబ్బుకూడా కావా లండి. ఆ డబ్బు మొత్తం కొందరి చేతు ల్లోనే నలుగుతోంది. వాళ్ళ ఇనప్పెట్టెల్లో మూలుగుతోంది. బేంక్‌లో వాళ్ళ ఖాతాల్లో తిరుగుతోంది. ఆ డబ్బు బయటపడాలండీ. ఏ కొందరి దగ్గిరో తిష్టవేసు క్కూచో కూడదు. మూల మూలలున్న డబ్బుని బయటకు లాగాలి. ఇవ్వనివాడిని కాల్చి చంపాలి. బయటపడ్డ డబ్బుని అందరికీ పంచాలి. అందరూ బాగుపడాలంటే అదొ క్కటే మార్గం. ఏం బాబూ, వింటు న్నారా?"

"వింటున్నా చెన్నా! డబ్బు మనిషి నైనందుకు ఆనందపడ్డంలేదు. సిగ్గుపడు తున్నాను. ఇంకా ముందుకు పోనివ్వు చెన్నా! ఇన్నేళ్ళూ నేను దూరంగా వున్న నిజాలకు నన్ను దగ్గిరకానివ్వు. ఇల్లాంటి

అవకాశం నాకిక దొరకదు. పద! న్నా!''
అన్నాడు ఉపేంద్ర ఆవేశంగా.

చెన్నయ్యకి ఉపేంద్రపట్ల అభిమానం కలిగింది. అది వెంటనే ప్రేమగా మారింది. వెను వెంటనే అది వాత్సల్యంగా స్థిరపడింది. అతన్లో వుగ్రహం కూడా పొంగి పొర్లింది. నగరం చివరికి పోనిచ్చేడు కారుని!-

మురికివాడలను చేరుకుంటోంది కారు. ఉపేంద్ర భయంతో, అసహ్యంతో, జాలితో జుగుప్సతో సీట్లో స్థిమితంగా కూర్చోలేక పోతున్నాడు.

నేలమీద ఇల్లాటి మురికివాడ వుంటాయని ఉపేంద్రకు మునుపు తెలీదు. పందులూ, దోమల్తోపాటు కొందరు మనుషులుకూడా ఆ వాడలో బతుకుతున్నారు. నాలుగు తాటాకులు కప్పి ఇళ్ళంటున్నారు. అరు బయట గోనెలు పరిచి, వాటిపైన కాలక్షేపం చేస్తూ - అవిగూడా నివాస యోగ్యాలంటున్నారు. ఎవళ్ళకీ వంటికిండా బట్టల్లేవు. ఎవళ్ళూ పరిశుభ్రంగా లేరు. ఎవళ్ళూ ఆరోగ్యంగా లేరు. వాళ్ళకీ కడుపునిండా తిండిలేదు. ఆకలి! దరిద్రం! ఆకలీ, దరిద్రమూ అక్కడ విలయతాండవం చేస్తున్నాయి.

చెన్నయ్య ఉద్రేకంతో చెబుతున్నాడు.

''ఇల్లాంటి వాడలు నగరానికి నలుగు వేపులా వుండి, నగరం మధ్యలో గూడా చాలా వున్నాయి బాబూ! దరిద్రులు వీళ్లు. దరిద్రంలో పుట్టేరు. దరిద్రంలో పెరుగుతున్నారు. దరిద్రంలోనే ఛస్తారు. వీళ్ళ బ్రతుకులింతే! మా బ్రతుకు లెందుకిలా తగలడ్డాయని అడగరు వీళ్లు. ఇది అన్యాయమని అరవడంలేదు వీళ్లు. ఎందుకో తెలుసా బాబూ! వీళ్ళలో మంచితనం యింకా బతికి వుందండి. మంచితనమంతా వీళ్ళ మధ్యనే బతుకుతుందండి. తిండి లేదు. చదువు లేదు. ఆరోగ్యం లేదు. మనిషిగా బతికేందు కవసరమైన వసతులూ లేవు. మనిషివి పెంచే డబ్బు అసలే లేదు. అయినా బతికేస్తున్నారు, ఓర్పుతో బతుకుతున్నారు. ఓర్పుకూడా ఒక పరిమితి వుంది బాబూ! వీళ్లు కళ్లు విప్పి పళ్లు పట పట లాడిస్తే-బడాబాబుల పని ఉల్టా సీదా అయిపోతుంది. ఆరోజు కూడా దగ్గిర పడుతోంది బాబూ! అప్పుడు ఈ మురికివాడలో చెలరేగిన విప్లవాన్ని ఆ దేవుడు సైతం ఆపలేడండి .. అది గదిగో అటు చూడండి. అదేమిటో చెప్పండి'' అనడిగేడు చెన్నయ్య- ముడు సుక్కుచున్న ఒక ఆకారాన్ని చూపించి.

''జంతువు చెన్నా! విచిత్రమైన జంతువు. దాని పేరు నాకు తెలీదు'' అన్నాడు ఉపేంద్ర.

చెన్నయ్య విషాదంగా నవ్వి అన్నాడు.

''జంతువుకాదు బాబూ!మనిషే! మూట కట్టుకుపోయి ఆకారం పోగొట్టుకున్నాడు. ఇవాళో రేపో అన్నట్టున్నాడు. అతని వయసిరవై! తమ కంటె చిన్నవాడు. ఆశ్చర్యపడకండి. మనిషి చేసిన డబ్బు కెంత పవరుందో అంచనా వేసుకోండి. అంతే!''

''ఇంత వికృతాన్ని ఇంక చూడలేను చెన్నా! సృష్టిలో ఈ దారుణాలక్కారణ మేమిటో చెప్పేవు. అది చాలు....కారు వెనక్కి తిప్పు చెన్నా! ఇంటికి పోదాం'' అన్నాడు ఉపేంద్ర.

వాళ్ళు ఇంటికి వస్తుండగా ఒక విషాదాన్ని చూసేరు. శవాన్ని మోసుకుపోతున్నారు నలుగురు! వాళ్ళ వెనక కొందరు జనం నడుస్తున్నారు. ఒకడు పైసలు గాల్లోకి ఎగరవేసేడు. నడుస్తున్న జనం ఆగి నేలమీదకి వంగి పైసలు ఏరుకుంటున్నారు. చివరికి - శవాన్ని మోసే నలుగురూ, శవాన్ని దించి పైసలకోసం ఎగబడుతున్నారు. ఉపేంద్ర కళ్లు మూసుకున్నాడు. చెన్నయ్య వివరిస్తున్నాడు....

''ఇది బాబూ డబ్బు విలువ! పైసలు చాలుబాబూ, తోకాడిస్తూ చేరిపోయే గజ్జి కుక్కలవుతారు. ఈ అశాంతి ఎక్కువ కాలం నిద్రపోదు. ఎప్పుడో వళ్లు విరుచుకుని లేచి నిలబడుతుంది. గాండ్రిస్తుంది. గొప్ప జాతిమీద లంఘిస్తుంది. పీకల్ని కొరుకుతుంది. నెత్తురు తాగుతుంది. ఆ రోజొచ్చేస్తుంది బాబూ! గొప్ప జాతికి ఆ ఆపద తొలగాలంటే ఈలోగా వాళ్ల జాగ్రత్త పడాలి. వాళ్ళలో మానసికంగా మార్పు రావాలి. దాచిన డబ్బూ, దోచిన డబ్బూ,-డబ్బూ-డబ్బూ- అందరికీ పంచివ్వాలి. దేశ సౌభాగ్యానికీ, సుఖశాంతులకీ ఈ దాచుకోవడాలూ, దోచుకోవడాలూ ఇక చెల్లవని వాళ్ళు తెలుసుకోవాలి....''

ఉపేంద్ర చెన్నయ్య ఆవేశానికి అడ్డంపడి అన్నాడు,

''చెన్నా! ఇంక నాకేం చెప్పకు. నే వినలేనింక. నా కిప్పుడు విశ్రాంతి కావాలి చెన్నా....నేను తీవ్రంగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావాలి. పద చెన్నా....పద!'

చెన్నయ్య తృప్తిగా గాలి పీల్చుకున్నాడు. కారుని మేడ వేపు వేగంగా తోలడం ప్రారంభించేడు.

* * *

బుద్ధ భగవానుడు కూడా ఈ దేశంలోనే పుట్టేడు. పాలరాతి మేడా, హంసతూలికా తల్పాలూ, ఉద్యానవనవిహారాలూ వగైరా హంగుల్లో ఆ మహాత్ముడు కొన్నేళ్లు గడిపి, ఒక రధ సారధి సాయంతో నగర ప్రవేశం చేసేడు. నగరంలో వృద్ధుల్ని చూసేడు. కుష్ఠు రోగుల్ని చూసేడు. శవాలను చూసేడు. రోగాలూ రొష్ఠులూ అకాల మరణాలూ ఎన్నో దుఃఖాలు చూసేడు. ఆ మహాత్ముని మనసు చలించింది. తాను ఇన్నాళ్ళూ గడిపిన సుందర జీవితం ఒక పీడకలలా తోచింది. ''నువ్వూ నేనూ - నా తల్లి దండ్రులూ, నా ప్రియమైన భార్యా, నా అనుంగు పుత్రుడూ అందరూ జరామరణాలకు తల వంచవలసిందేనా? తరుణోపాయం లేనే లేదా?'' అని వాపోతూ రధ సారధిని అడిగేడు. సారధి చాలా ఓపికతో ఆయన ప్రశ్న లన్నింటికీ సమాధానాలు యిచ్చేడు. సిద్ధార్థుడు బుద్ధ భగవానునిగా పరిణమించడానికి ఆ రధసారధి చాలా వరకు తోడ్పడ్డాడు.

ఈ విధంగానే ఈ కథగూడా నడుస్తుందను కున్నాను. అల్లా నడవలేదు. పైగా అడ్డం తిరిగింది. ఆ వివరాలు రాస్తాను,

—రచయిత.

* * *

ఉపేంద్ర కారు దిగి చెన్నయ్యను తనతోపాటు తన గదిలోకి రమ్మన్నాడు. చెన్నయ్య ఉపేంద్రను అనుసరించేడు.

గదిలో...

ఉపేంద్ర గుప్పిటనిండా వందరూపా యిల కాగితాలు తీసుకుని చెన్నయ్య కిస్తూ అన్నాడు....

"చెన్నా! ఈ నోట్లను లెఖ్ఖపెట్టలేదు, పదివేలు మించి వుండవచ్చు. ఇది నా తండ్రిగారి డబ్బు కాదు. నాది! మనం చూసిన దరిద్ర నారాయణులకు నేను ఇంత కంటె ఎక్కువగా సాయపడలేను. దయచేసి ఈ డబ్బు తీసుకెళ్లు. వాళ్ళందరికీ పంచు. ఆ విధంగానైనా కలతపడ్డ నా మనసుకి కొంత తృప్తి కలిగించు చెన్నా ! వెళ్లు".

చెన్నయ్య వెంటనే కదల్లేకపోయేడు. ఉపేంద్ర మంచితనానికి, సున్నిత హృదయానికీ అతను జోహార్లర్పించేడు. అ పైనగాని అతను ఆగది విడిచిపెట్టలేదు.

అంతె!

వేసవికాలం యింకా వెళ్ళనూలేదు. ఎండలు తగ్గనూలేదు. దేశం మండిపోవడం చల్లారనూలేదు. కానీ చెన్నయ్య మాత్రం కనుపించడంలేదు. ఉపేంద్ర దగ్గిర డబ్బు తీసుకున్న రోజునే చెన్నయ్య పరారీ అయ్యేడు. రోజుకో ఊళ్ళో కన్పిస్తున్నట్టు వార్తలందుతున్నాయి. ఆ డబ్బుతో అతను, అలిసిపోయేలా పరుగులెత్తుతున్నట్టు ఎప్పటికప్పుడు తెలుస్తూనే వుంది.

పేదవాళ్ళనీ, వాళ్ళ సమస్యల్నీ గాలికొదిలి—వాళ్ళ కందించవలసిన డబ్బు చేతుల్లో పడగానే చెన్నయ్య పారిపోయేడు! పా....రి....పో....యే....డు....

ఇక్కడితో కథ అయిపోలేదు...

జరిగిన చరిత్ర యావత్తూ విన్న రంగనాధరావు ఉపేంద్రను మందలించబోయేడు. కానీ, ఉపేంద్ర తండ్రి నోరును కట్టేసేడు.

"తిట్టకు నాన్నా! అమెరికాలో చదివొచ్చిన కుర్రాడ్ని నేను. తిట్టకు. నీకు మంచి జరిగినందుకు సంతోషించు. ఎక్కడో-వీధుల్లో-మనకి విరోధు లున్నారని నాకు పాఠాలు చెప్పేవు. అవునా? కానీ, నీ ఇంట్లోనే వున్న నీ బద్ధవిరోధిని నువ్వు గమనించలేక పోయేవు. అయ్‌పిటీయూ! కాన్నేను అమెరికా కుర్రాడ్ని. గాలి పీల్చి గుణం చెప్పే మనిషిన్నేను. ఆ స్టుపిడ్ చెన్నాగాడు- ఆనాడు-నా గది కొచ్చి తొంగిచూసిన వైనం, నీ ఉపన్యాసం వాటుగా విని పళ్ళునూరిన విషయం నేను గమనించేను. నేనే గమనించేను. వాడిని తొంగదీసుకోకపోతే, ఈ ఇంటో మనలో ఎవరో ఒకళ్లు వాడి కసికి మసై పోక తప్పదని నాకు తెలుసు. ఈ జాకాల్‌గాడి మనసులో యింకా ఎన్ని భయంకరమైన ఆలోచనలున్నాయో తెలుసుకోవడానికి నేనే వాడిని కోరి నగరం చూపించమన్నాను. అమాయకపు వెధవలా నటించి వాడి ఆలోచనలూ, వాడి ఆవేశమూ తెలుసుకున్నాను. వాడు నాకు నగరంలో మేడలూ, మిద్దెలూ-వైభవాలూ, ఉత్సవాలూ. చూపించలేదు-చూపించడని తెలుసు నాకు. మురికినీ,మురికి వెధవల్నీ,పందుల్నీ,పందుల్లాటి మనుషుల్నీ. ఇరుకు కుళ్లు సందుల్నీ చూపించి నా మనసు పాడుచేయా లనుకున్నాడు రోగ్! అతి సున్నితమనుకున్నాడు నా మనసు. ఈ మనసు, ఈ హృదయం మేడిన్ అమెరికా అని వాడికి తెలీదు. నేను ఎవరికి పుట్టేనో-ఏ గుంపులో పెరిగేనో వాడికి తెలిసినా. దేవుడిచ్చిన ఈ రూపుని చూసి మోసపోయేడు ఫూల్! కానీ,వాడి అంతరాంతరాలు నాకు తెలుసు. వాడి ఆవేశానికి విలువెంతో; వాడి రోషానికి మందేవిటో నాకు పూర్తిగా తెలుసు. పదివేల రూపాయల్తో వాడిని తోలేసేను. డబ్బుతో వాడిని కొట్టేను, చంపేను! ఈ డేంజరస్ రోగ్ కోరుకున్నట్టు దేశంలో వున్న దరిద్రులందరికీ మన ఆస్తిని పంచాలంటే—మనిషికో పైసా గిడుతుంది. మనదగ్గిరకూడ పైసాయే మిగుల్తుంది. లెక్కలు నాకు చెబుతాడా ఫూల్! వాడికే పెట్టేను చిన్న టెస్టు—విత్ టెన్ థౌజెండ్ బక్స్! పేదలకి పంచమని పదివేలు వాడి చేతుల్లో పోసేను. డబ్బుమీద యావ వాడి ఆవేశాన్ని చంపింది. వెధవ—పరుగెత్తేడు. వాడే గనక ఆ పదివేలూ పేదలకు పంచితే నా కళ్ళా నా క్కనిపించివుంటే—అఫ్‌కోర్స్, ఇటీజ డ్రీమ్!—కానీ, కనిపించివుంటే, వాడ్ని చంపేసివుందును. అంత మంచి వాడు మనదగ్గిర బతక్కూడదు. ఆ కష్టం తప్పించేడు. నా చేతిలో చచ్చే అదృష్టం గాని, పేదలచేత సన్మానం చేయించుకునే అవకాశంగానీ వాడికి లేవు. అందుకే—హీరోనేనే! లుక్ ఫాదర్....నీ బద్ధ విరోధిని, ప్రథమ విరోధిని. పదివేలతో చంపేసేను. ఇప్పుడు చెప్పు నాన్నా—నేను చేసింది క్రైమా? ఫ్రాడా?"

రంగనాధరావు మరేమీ మాటాడలేకపోయేడు. ఆయన కళ్ళు ఆనందంతో చెమ్మగిలేసేయి. ఆపైన నీళ్ళతో నిండిపోయేయి. ఉపేంద్ర తన కళ్లకి—అందువల్ల—మసకమసగ్గా కనుపిస్తున్నా, తనకోసం దిగివచ్చిన దేవదూతలాగున్నాడు. సాక్షాత్తు దేవదూత తన కుమారుడైనందుకు ఆయన గర్విస్తున్నారు. చేతులు రెండు కొడుకువేపు చాచేడు. ఆ చేతులమధ్య కొడుకు మేరు పర్వతంలా వచ్చి చేరేడు.

ఉపేంద్రను ప్రేమతో గాఢాలింగనం చేసుకున్నాడు రంగనాధరావు....

ఇప్పటికీ ఈ కథ పూర్తికాలేదు....

ఉత్తర హిందూస్థానంలో చెన్నయ్య స్థిరపడ్డాడు. "చెన్నాస్ ఆటోమొబైల్స్" ప్రారంభించి రెండుచేతులా ఆర్జిస్తున్నాడు. వేసవి వెళ్లిపోయింది, వర్షాకాలమూ దాటింది, శీతాకాలం ఆసన్నమైనప్పుడు చెన్నయ్య పెళ్లి చేసుకున్నాడు! ఆ పెళ్లితో తృప్తిపడక ఇద్దరు ముండల్నిగూడా చేరదీసేడు. ఆనందంగా బతకడానికి ఈ ఏర్పాట్లు చాలనుకున్నాడు.

కానీ, చెన్నయ్యకి ఇప్పుడుగూడా సుఖనిద్ర పట్టడంలేదు. రాత్రిళ్లు యింకా ఆలోచనలు చేస్తూనేవున్నాడు. అవి పేదల గురించి కావు గనక ఆ ఆలోచనల్లో వేడి ఏమాత్రమూ లేదు. అల్లాగని అవి చల్లటి కమ్మటి ఆలోచనలూ కావు—క్లాస్ వన్ కుట్రల్తో కూడిన భయంకరమైన ఆలోచనలు.

చాలీచాలని వేతనాలకోసం అల్లరిచేస్తున్న తన పనివాళ్ల గొంతులెట్లా కోయాలో, తన దగ్గిరున్న డబ్బుని రోజుకి రెట్టింపుగా ఎల్లా పెంచాలో వగైరా పథకాల్లో మునుగుతున్న చెన్నయ్యకి నిద్రెల్లా పడుతుంది?

అందుచేత—

ఈ కథ ఎప్పటికీ పూర్తికాదు. ★★